E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 05-08-2025 (వారం) మంగళవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గింపును పరిశీలిస్తాం: కేంద్రం » 3లో

# అసెంబ్లీలో 'కాళేశ్వరం'పై చర్చ

## పెడతాం: సీఎం రేవంత్



- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించింది
- ఊరు, పేరు, అంచనాలు మార్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది
- ఇది పూర్తి స్వతంత్ర కమిషన్.. అందరి అభిప్రాయాలు తీసుకొని నివేదిక ఇచ్చింది
- కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించాకే ముందుకెళ్తాం

ఈ కబురు, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ఎలాంటి రాజకీయ జోక్యం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ నివేదికను అసెంబ్లీలోపెట్టి చర్చించి, అందరి అభిప్రాయాలు తీసుకున్న తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తామని చెప్పారు. ఇది స్వతంత్ర కమిషన్ ఇచ్చిన నివేదిక అని, సిఫార్సుల ఆధారంగా చర్యలు ఉంటాయి తప్ప.. ఎలాంటి కక్షపూరిత చర్యలకు తావులేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై నీటిపారుదల, న్యాయ, సాధారణ పరిపాలన శాఖలకు చెందిన ముగ్గురు కార్యదర్శులతో కమిటీ వేసి, సంక్షిప్త నివేదిక రూపొందించినట్లు చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో కమిషన్ నివేదికపై కూలంకషంగా చర్చించి ఆమోదం తెలిపింది. అనంతరం రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

తరువాయి 2లో



## జమైన భారతీయుడు అలా మాట్లాడడు!

» రాహుల్ చైనా వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం
» ఆ దేశం 2000 చ.కి.మీ.ల మన భూభాగాన్ని ఆక్రమించిందని మీకెలా తెలుసు?
» మీరు అక్కడ ఉన్నారా? అంటూ నిలదీత
» రాహుల్ మెరుగ్గా మాట్లాడాల్సిందని న్యాయవాది సింఘ్వీ అంగీకారం
» పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట
» లఖ్‌నవూ కోర్టులో విచారణపై సుప్రీం స్టే

తరువాయి 2లో



## శిబుసొరేన్ కన్నుమూత

- కిడ్నీ వ్యాధికి చికిత్స పొందుతూ.. ఢిల్లీ ఆస్పత్రిలో తుదిశ్వాస
- సుదీర్ఘ పోరాటంతో జార్ఖండ్ రాష్ట్రాన్ని సాధించిన నేత శూన్యమే మిగిలింది: సీఎం హేమంత్
- ఆస్పత్రికెళ్లి నివాళులర్పించిన మోదీ
- జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరు
- 'సంతాలీ జాతి గురూజీ'గా గుర్తింపు

తరువాయి లో

## లాభాల్లో ముగిసిన సూచీలు.. 24,700 ఎగువన నిఫ్టీ

» 4లో



మొటిమలు పోవాలంటే.. తమన్నా చెప్పిన చిట్కా ఇదే! » 5లో





## భారత్‌పై మరిన్ని సుంకాలు

తరువాయి 3లో



## త్వరలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

తరువాయి 2లో



## టాలెంట్ వదిలేసి బొట్టుపై ట్రోల్స్

తరువాయి 3లో

6 దేశాలు.. 23 సెట్స్.. అడివి శేష్ 'జీ2' రిలీజ్ ఎప్పుడంటే? » 5లో



ఇంగ్లాండ్‌తో ఐదో టెస్టు.. ఉత్కంఠ పోరులో భారత్‌దే విజయం » 6లో





» 2లో

## 'గిరిజన సంక్షేమానికి ఎనలేని కృషి'.. శిబూ సోరెన్‌కు రాష్ట్రపతి, ప్రధాని నివాళులు

# ఇది విరమణ కాదు.. విరామం మాత్రమే



ఈ కబురు: తాము 72 గంటల దీక్షకు అనుమతి కోరితే ప్రభుత్వం నాలుగు రోజులపాటు దీక్షను వాయిదా వేయాలని హైకోర్టుకు సూచించిందని.. తెలంగాణ జాగృతి క్రమశిక్షణ గల సంస్థ అని.. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ నిరాహారదీక్షను విరమిస్తున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సోమవారం ఉదయం ఆమె ఇందిరాపార్కు వద్ద 72 గంటల నిరాహార దీక్షను ప్రారంభించారు. సాయంత్రం ఆమె ధర్నా చౌక్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం నాలుగు రోజులపాటు దీక్షను వాయిదా వేయాలని కోరినందుకు హైకోర్టు దీక్షకు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ హైకోర్టుకు వెళ్తే, ప్రభుత్వం అనేక సాకులతో దీక్షకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకుందని చెప్పారు. ఇది విరమణ కాదని.. విరామం మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తిచూపుతూ బీసీల తరపున పోరాటం కొనసాగిస్తామన్నారు. సింహం ఒక అడుగు వెనక్కి వేస్తే వెనక్కి తగ్గినట్టు కాదని.. అలాగే తాము ఒక అడుగు వెనక్కి వేస్తే పది అడుగులు ముందుకు వేస్తామన్నది గుర్తు పెట్టుకోవాలన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం ఆగదని అనేక రూపాల్లో కొనసాగిస్తామన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ టైం పాస్ ధర్నాలు చేస్తున్నదని.. వాటితో సాధించేది ఏమీ లేదన్నారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు రాష్ట్రపతి వద్దకు వెళ్లి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఆర్డినెన్స్‌ను తొక్కి పెట్టిన గవర్నర్‌పై సుప్రీం కోర్టులో కేసు వేయాలన్నారు. ఢిల్లీలో టైమ్ పాస్ ధర్నాలు చేస్తే తెలంగాణ బీసీ బిడ్డలు ఊరుకోరని హెచ్చరించారు. బీసీ సంఘాలు, నాయకులతో సమాలోచనలు చేసి మరో రూపంలో పోరాటం చేస్తామన్నారు. లోకల్ బాడీల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళ్తే ఎన్నికలు ఎట్లా ఆపాలో తమకు తెలుసన్నారు.

తరువాయి 3లో

భాగ్యనగరంలో భారీ వర్షపాతం

## నమోదు.. ఈ ఏడాదిలోనే హయ్యెస్ట్ రికార్డు



తరువాయి 2లో



## బీఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

» 2లో

## కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి



» 3లో

## బీసీ రిజర్వేషన్లపై నాటకమాడుతున్న కాంగ్రెస్



» 3లో

మొదటి పేజీ తరువాయి

# అసెంబ్లీలో 'కాళేశ్వరం'పై చర్చ పెడతాం: సీఎం రేవంత్



నాడు హామీ ఇచ్చాం...
రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోవడంపై అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ చేపడతామని ఎన్నికలప్పుడు ప్రజలకు హామీ ఇచ్చా మని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. దాని ప్రకారమే న్యాయరంగంలో విశేష అనుభవం ఉన్న ఉమ్మడి ఏపీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, తొలి లోక్‌పాల్‌గా వ్యవహరించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ ఆధ్వర్యంలో కమిషన్‌ను నియమించామని గుర్తుచేశారు.
ఈ కమిషన్ 16 నెలలపాటు అందరి అభిప్రాయాలు తీసుకుని 665 పేజీల నివేదికను రూపొందించిందని, దీన్ని మంత్రివర్గం ఆమోదించిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. 'ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతికి పాల్పడి అక్రమాలకు పునాదులు వేసి నిర్మించిన కాళేశ్వరం కూలిపోయింది. ఈ విషయాన్ని కమిషన్ స్పష్టంగా తన నివేదికలో పొందుపర్చింది. రాజకీయ నేతలు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు, నిపుణులు, ప్రజా సంఘాలు, ప్రజలు, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించడమేకాక, వారి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. మంత్రివర్గం ఆమోదించిన నివేదికను శాసనసభలో ప్రవేశ పెట్టి, అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను, ప్రతిపక్ష నాయకుడు, అప్పటి నీటిపారుదల మంత్రి, ఇతర మంత్రుల అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడానికి అవకాశం కల్పిస్తాం. దీనిపై సభ్యులకు పూర్తి అవగాహన కల్పిస్తాం. తొందరలోనే సభ ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను విన్నాకే ప్రభుత్వం ముందుకెళ్తుంది' అని సీఎం చెప్పారు. నోటీసులు ఇచ్చి.. వాదనలు విన్న కమిషన్ 'కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక భూమిక పోషించిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు, నిర్మాణ సంస్థలకు నోటీసులు ఇచ్చి వారికి తమ వాదనలు వినిపించడానికి కమిషన్ పూర్తి అవకాశం కల్పించింది. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాణహిత-చేవేళ్లకు గోదావరి నీళ్లు తీసుకుని రావడానికి ప్రాజెక్టు డిజైన్ చేస్తే.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఏడాదిన్నర తరువాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రీడిజైన్ పేరిట ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు స్థలం తుమ్మిడిహెట్టి నుంచి మార్చి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను నిర్మించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిన మూడేళ్లల్లోనే మేడిగడ్డ కుంగడం, అన్నారం, సుందిళ్ల పగలడం జరిగింది. ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణ లోపాలు ఉన్నాయని నిపుణులు నివేదించారు. ప్రాజెక్టులు ప్రమాదంలో పడ్డాయని సాంకేతిక నిపుణులు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు గుర్తించి వాటి మీద విచారణ చేశాయి. ఆ విచారణలో ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణలో లోపాలు ఉన్నాయిని తేల్చాయి. దీని మీద పూర్తిస్థాయి విచారణ జరగాలని ఆనాటి ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చాయి. మా పార్టీ నాయకుడు రాహుల్ గాంధీతోపాటు టీపీసీసీ అధ్యక్షుడిగా నేను, మా కాంగ్రెస్ నాయకులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఉత్తమకుమార్ రెడ్డి ఈ ప్రాజెక్టులను సందర్శించాం. లోపభూయిష్టమైన నిర్ణయాలు, అవినీతి, అశ్రిత పక్షపాతం నిర్లక్ష్య వైఖరి ఎన్నో లోపాలతో కూడుకున్న నిర్ణయాల వల్ల రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా కూలిపోయింది' అని రేవంత్‌రెడ్డి అన్నారు. అనుకూలమైతే ఒకలా.. లేదంటే మరోలా.. నివేదికలు తమకు అనుకూలంగా ఉంటే ఒకలా.. లేదంటే మరోలా మాట్లాడడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటేనని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కమిషన్ నివేదికను వారు తప్పుపట్టడం సహజమేనని వ్యాఖ్యానించారు. ఇది రాజకీయ నివేదికనో, ప్రభుత్వ నివేదికనో కాదని, ఇది స్వతంత్ర కమిషన్ ఇచ్చిన నివేదిక అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎవరు ఏ రకమైన విశ్లేషణలు చేస్తారన్నది వారి విజ[illegible]క్షతకే వదిలేస్తున్నానని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన బావ (హరీశ్‌రావు) అవినీతి చేశారని, ఇందులో ఎవరెవరు కుమ్మక్కయ్యారో కవిత.. జస్టిస్ చంద్ర ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చి ఉంటే బాగుండేదని సీఎం వ్యాఖ్యానించారు. కవిత అప్పుడు మాట్లాడకుండా, ఇప్పుడు ఇక్కడ ప్రశ్నించడం ఎందుకని, కోల్‌కతాకు వెళ్లి అడగమనండి అని పేర్కొన్నారు. కమిషన్ నివేదికపై ఊహాజనిత వార్తలు, కల్పనకు అవకాశం ఉండకూడదనే ఏ శషభిషలు లేకుండా అన్ని విషయాలను స్పష్టంగా మీడియాకు చెప్పానన్నారు.

మొదటి పేజీ తరువాయి

మొదటి పేజీ తరువాయి

# జమైన భారతీయుడు అలా మాట్లాడడు!



న్యూఢిల్లీ, ఈ కబురు: చైనా భారత భూభాగాన్ని ఆక్రమించిందని.. అరుణాచల్ ప్రదేశ్‌లో భారత జవాన్లను కొడుతోందని వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆయన నిజంగా భారతీయుడైతే ఇలాంటి వ్యాఖ్యలు చేయరని స్పష్టంచేసింది. గల్వాన్ లోయలో 2020 జూన్‌లో భారత, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణల్లో 20 మంది భారత జవాన్లు అమరులైన సంగతి తెలిసిందే. చైనా భూభాగాన్ని ఆక్రమించుకుందని, ప్రధాని మోదీ, ఆయన ప్రభుత్వం చైనాకు లొంగిపోయారని 2022 డిసెంబరులో 'భారత్ జోడో యాత్ర' సందర్భంగా రాహుల్ విమర్శించారు. ఆయన భారత సైన్యాన్ని అవమానించేలా మాట్లాడారంటూ లఖ్‌నవూ ప్రత్యేక కోర్టులో ఉదయ్‌శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసులో తమ ముందు హాజరు కావాలని కోర్టు రాహుల్‌కు ఈ ఏడాది ఫిబ్రవరిలో సమన్లు జారీచేసింది. దీనిని ఆయన అలహాబాద్ హైకోర్టులో సవాల్ చేశారు. ఆయన వ్యాజ్యాన్ని న్యాయస్థానం మే 29న కొట్టివేసింది. ఆర్మీ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడే హక్కు వాక్‌స్వాతంత్ర్యం కిందకు రాదని.. కోర్టు ముందు ఆయన హాజరు కావలసిందేనని స్పష్టంచేసింది. దీంతో తనపై కేసును రద్దు చేయాలంటూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో క్వాష్ పిటిషన్ వేశారు. ఇది సోమవారం జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టీన్ జార్జి మసీహ్‌తో కూడిన ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా జస్టిస్ దత్తా రాహుల్ తీరుపై కటువైన వ్యాఖ్యలు చేశారు. 'చైనా మన భూభాగంలో 2 వేల చదరపు కిలోమీటర్లు ఆక్రమించిందని మీకెలా తెలుసు? మీరు అక్కడ ఉన్నారా? విశ్వసనీయ ఆధారాలేమైనా మీ వద్ద ఉన్నాయా? పార్లమెంటులో మాట్లాడకుండా సోషల్ మీడియాలో ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు?

# బీఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా



**ఈ కబురు,హైదరాబాద్: బీఆర్ఎస్‌కు షాక్ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, అచ్చం పేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం (ఆగస్టు4) బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్‌కు పంపించారు. పార్టీపై అసంతృప్తితో రాజీనామా చేస్తున్నట్లు అధినేత కేసీఆర్‌కు లేఖ రాశారు. బాలరాజుతో పాటుగా మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు రాజీనామా చేసే అవకాశం ఉందనే ప్రచారం జోరందుకుంది. గువ్వల బాలరాజ్ 2014 నుంచి 2023 వరకు రెండు సార్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పనిచేశారు. అయితే, మూడోసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. దీంతో నాటి నుంచి పార్టీలో ఇన్‌యాక్టీవ్‌గా ఉన్నారు. ఈ క్రమంలో ఆదివారం (ఆగస్టు3) రాత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుతో గువ్వల బాలరాజ్ భేటీ అయ్యారు. ఇవాళ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. కాగా, బాలరాజు త్వరలో బీజేపీలో చేరే అవకాశం ఉందని సమాచారం.**

## 'గిరిజన సంక్షేమానికి ఎనలేని కృషి'.. శిబూ సోరెన్‌కు రాష్ట్రపతి, ప్రధాని నివాళులు



ఈ కబురు: ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ (81) కన్నుమూసిన విషయం తెలిసిందే. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ.. దిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. రాష్ట్రపతి, ప్రధాని వేర్వేరుగా ఆస్పత్రిని సందర్శించి.. శిబూ సోరెన్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను పరామర్శించారు. గిరిజన, పేద, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించేందుకు శిబూ సోరెన్ ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తదితరులు శిబూ సోరెన్‌కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. శిబూ సోరెన్ భౌతికకాయాన్ని సాయంత్రం 4 గంటల సమయంలో రాంచీకి తరలించి, అనంతరం మొరాబాది ప్రాంతంలోని ఆయన నివాసానికి తీసుకెళ్తామని ఝార్ఖండ్ ఆరోగ్య మంత్రి ఇర్ఫాన్ అన్సారీ వెల్లడించారు.జేఎంఎం వ్యవస్థాపకుల్లో ఒకరైన, ఝార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేకపోయారు. తండ్రి మరణంపై హేమంత్ సోరెన్ మీడియాతో మాట్లాడారు. "దేశ గిరిజన వీరుడు ఇక మన మధ్య లేరు. ఆయన చివరి క్షణం వరకు పోరాడారు. గొప్ప వ్యక్తిని కోల్పోయినందుకు మాటలు రావడం లేదు" అని పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# మాజీ సీఎం, జేఎంఎం వ్యవస్థాపకుడు శిబుసోరేన్ కన్నుమూత



రాంచీ/న్యూఢిల్లీ, ఈ కబురు: గిరిజనుల హక్కుల కోసం, వారి సాధికారత కోసం, ముఖ్యంగా సంతాలీ జాతి అభివృద్ధి కోసం అవిరళ కృషి సల్పిన జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) పార్టీ వ్యవస్థాపకుడు శిబు సొరేన్ కన్నుమూశారు. 81 ఏళ్ల శిబు.. గత నెల రోజులకు పైగా కిడ్నీ సంబంధిత వ్యాధితో ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 8.56 గంటల సమయంలో ఆసుపత్రిలోనే ఆయన తుదిశ్వాస విడిచినట్టు డాక్టర్ ఏకే భల్లా ప్రకటించారు. "నెల రోజుల కిందట ఆయనకు గుండెపోటు వచ్చింది. ఆసుపత్రిలో అత్యవసర చికిత్సల విభాగంలో వైద్యం అందించాం. శిబు ప్రాణాలు కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేశాం. సోమవారం పరిస్థితి విషమించి.. ఆసుపత్రిలో కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు." అని డాక్టర్ భల్లా వివరించారు.

సంతాలీ జాతి గురూజీ..

జార్ఖండ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో శిబు సొరేన్ చేపట్టిన ఉద్యమాలు.. దేశ వ్యాప్తంగా ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టాయి. సుదీర్ఘకాలం ఉద్యమాలతోనే గడిపిన శిబు సొరేన్.. గిరిజనుల హక్కుల కోసం పోరాడారు. ముఖ్యంగా సంతాలీ ప్రజల అభ్యున్నతి, పేదరికం, విద్య వంటివాటి కోసం ఉద్యమాలు చేశారు. ఫలితంగా సంతాలీ జాతి గురూజీ (దిశోం గురూజీ)గా ఆయన మన్ననలు పొందారు. 38 ఏళ్ల కిందట జేఎంఎం పార్టీని స్థాపించారు. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. అయితే.. ఆయన రాజకీయ జీవితం వివాదాల సుడుల్లో చిక్కుకుంది. పలు కేసులు కూడా నమోదై.. జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కాగా, తన తండ్రి మరణంతో తనకు శూన్యమే మిగిలిందని జార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్ కన్నీటి పర్యంతమయ్యారు. "దిశోం గురూజీ మనల్ని వదిలి వెళ్లిపోయారు. నాకిప్పుడు శూన్యమే మిగిలింది." అని 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఇదిలావుంటే, మాజీ సీఎం శిబు మరణంతో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను నిరవధికంగా వాయిదా వేశారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల సంతాప దినాలను ప్రకటించింది. పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు శిబు సొరేన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడిగా అభివర్ణించారు.

నేడు అంత్యక్రియలు

శిబు సొరేన్ భౌతిక కాయాన్ని సోమవారం సాయంత్రం ఢిల్లీ నుంచి జార్ఖండ్ రాజధాని రాంచీకి తరలించారు. మంగళవారం ఉదయం వరకు జేఎంఎం కేంద్ర కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం.. రామ్‌గఢ్ జిల్లాలోని శిబు స్వగ్రామానికి తరలించి అక్కడే అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

ఆసుపత్రికి మోదీ

శిబు సొరేన్ మరణ వార్త తెలియగానే.. ప్రధాని మోదీ గంగారామ్ ఆసుపత్రికి చేరుకుని నివాళులర్పించారు. సీఎం హేమంత్ సొరేన్ సహా కుటుంబ సభ్యులను ఓదార్చారు. గిరిజనుల కోసం శిబు జీవితాంతం కృషిసల్పారని, పేదలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతిని ఆకాంక్షించారని ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా శిబు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అమిత్‌షా, నితిన్ గడ్కరీ సహా పలువురు కేంద్ర మంత్రులు, జార్ఖండ్ గవర్నర్ సంతోష్ గంగ్వార్, ఖర్గే, రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్, తమిళనాడు సీఎం స్టాలిన్ సంతాపం వ్యక్తం చేశారు. ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్.. శిబు సొరేన్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం, సాధికారత కోసం తామిద్దరం కలిసి ఉద్యమించిన రోజులు ఇప్పటికీ కళ్లముందు

మొదటి పేజీ తరువాయి

# భాగ్యనగరంలో భారీ వర్షపాతం నమోదు.. ఈ ఏడాదిలోనే హయ్యెస్ట్ రికార్డు





ఈ కబురు: సోమవారం (ఆగస్టు 4) సాయంత్రం భాగ్యనగరంలో కురిసిన భారీ వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్థం చేసింది. ప్రధాన రహదారులు జలమయమవ్వగా.. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరదనీరు చేరింది. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. షరామామూలుగా భారీ వర్షానికి నగరంలో ఎక్కడికక్కడే ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని అవస్థలు పడుతున్నారు. సికింద్రాబాద్ నుంచి పంజాగుట్ట వరకు, లక్డీకాపూల్ నుంచి అమీర్‌పేట్ వరకు, దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి నుంచి ఐకియా వరకు, ఐకియా నుంచి జేఎన్‌టీయూ వరకు, మెహిదీపట్నం నుంచి లక్డీకాపూల్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ రెండు గంటల వరకూ ఇళ్లలో ఉన్నవారు బయటకు రావొద్దని నగరవాసులకు మెసేజ్ ల రూపంలో విజ్ఞప్తి చేసింది.కాగా.. రెండు గంటల్లో నగరంలో కురిసిన వర్షం.. ఈ ఏడాదిలోనే హయ్యెస్ట్ రికార్డుగా నమోదైనట్లు తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. కుత్బుల్లాపూర్ లో అత్యధికంగా 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. షేక్ పేట్ లో 12.4, బంజారాహిల్స్ 12.5 సెంటీమీటర్లు, యూసుఫ్ గూడలో 11.7, శ్రీనగర్ కాలనీ 10.6, కూకట్‌పల్లిలో 10 సెంటీమీటర్లు, మైత్రీవనంలో 9.2, మూసాపేటలో 7.9, జూబ్లీహిల్స్ లో 7.4, మెహదీపట్నంలో 5.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు.

# త్వరలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

ఈ కబురు,హైదరాబాద్: త్వరలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు (సోమవారం, ఆగస్టు 4వ తేదీ) తెలంగాన కేబినెట్ సమావేశం నిర్వహించారు.సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన అనంతరం అసెంబ్లీని నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా అసెంబ్లీలో కాళేశ్వరం రిపోర్ట్‌పై చర్చించనున్నారు. కాళేశ్వరం నివేదికపై అసెంబ్లీలో చర్చలు అనంతరం దర్యాప్తు సంస్థలకు అప్పగించాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా కాళేశ్వరం కమిషన్ నివేదిక పైనే అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉంది. కాళేశ్వరంపై అవతవకలపై ఏర్పాటు చేసిన కమిషన్.. తుది నివేదికను కొన్ని రోజుల క్రితం ప్రభుత్వానికి అందించింది. ఈ నేపథ్యంలో నేటి కేబినెట్ సమావేశంలో కూడా దీనిపైనే ప్రధానంగా చర్చించారు.మరోవైపు.. కాళేశ్వరంలో ఎక్కడా అవినీతి జరగలేదని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. డిజైన్‌లో లోపాలు లేవని అంటున్నారు. అది కాంగ్రెస్ కమిసన్ అని వారు విమర్శిస్తున్నారు. వ్యాప్కో సంస్థ సూచనల మేరకు ప్రాజెక్టు నిర్మాణం జరిగినట్టు తెలిపారు. కాగా, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ నేతలు ఈరోజు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్‌తో వర్కింగ్



# సాయంత్రం వేళ భారీ వర్షం..


మాదాపూర్ సైబర్ టవర్స్ వద్ద వాహనాల రద్దీ


రాయదుర్గం మెట్రో స్టేషన్ కింద బారులు తీరిన వాహనాలు


ఖాజాగూడలో చుట్టుపై కూలిన పిడుగు

**ట్రాఫిక్ తో ఐటీ కారిడార్ అతలాకుతలం**

**ఖాజాగూడలో చెట్టుపై పిడుగు**

ఈ-కబురు, శేరిలింగంపల్లి : నగరంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షా నికి ఐటీ కారిడార్ ట్రాఫిక్ అతలాకుతలమైంది. ట్రాఫిక్ రద్దీతో ఐటీ కారిడార్ లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాధారణ రోజుల్లోనే సాయంత్రం వేళల్లో గచ్చిబౌలి, మాదాపూర్ ఐటి కారిడార్ ప్రాంతాలు ట్రాఫిక్ వలయంలో చిక్కుకుంటుండగా, సోమవారం సాయంత్రం కురిసిన వర్షా నికి ఐటి కారిడార్ స్థంభించిపోయింది. ఐటి కారిడార్ పరిధిలో ఉన్న జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి ఉద్యోగులు బయటకు వచ్చే సమయంలోనే భారీ వర్షం కురవడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఐటి కారిడార్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వరద నీరు రహదారుల మీద నిలిచిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గచ్చిబౌలి బయోడైవర్సిటీ జంక్షన్, రాయదుర్గం చౌరస్తా, మాదాపూర్ మైండ్ స్పేస్ చౌరస్తా, హైటెక్ సిటీ, నానక్ రాంగూడ ఔటర్ రింగురోడ్డు సర్కిళ్లు వాహనాల బారులతో కనిపించాయి. రహదారుల మీద నిలిచిపోయిన వరద నీటిని తొలగించేందుకు జీహెచ్ఎంసీ, హైడ్రా సిబ్బంది రంగంలోకి దిగి పలు ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు వర్షంలో పోలీసులు అవసోపాలు పడ్డారు.

**ఖాజాగూడలో చుట్టుపై పడిన పిడుగు...**

సోమవారం సాయంత్రం ఉరుములతో కూడిన వర్షం కారణంగా గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని ఖాజాగూడలో పిడుగు పడింది. ఒక్కసారిగా భారీ శబ్దంతో పడిన పిడుగుపాటుకు స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఖాజగూడలోని ఓ నిర్మానుష్య ప్రదేశంలో ఉన్న తాటిచెట్టు మీద పిడుగు పడడంతో తాటిచెట్టుకు మంటలు అంటుకొని కాలిపోయింది. కాగా జనసమ్మర్ధం లేని నిర్మానుష్య ప్రదేశంలో పిడుగు పడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గింపును పరిశీలిస్తాం: కేంద్రం



ఈ కబురు: కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పలపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండరడ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు"కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం" అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.

# భారత్‌పై మరిన్ని సుంకాలు

**రష్యా చమురు కొనుగోళ్లే కారణం**

**భారత్ నుంచి రష్యాకు భారీగా ఆర్థిక వనరులు..**

**దీంతోనే ఉక్రెయిన్ యుద్ధం: ట్రంప్**

**ఘాటుగా స్పందించిన భారత్**

**ఐరోపా సమాఖ్య, అమెరికా అన్యాయంగా టార్గెట్ చేస్తున్నాయని మండిపాటు**



వాషింగ్టన్, ఈ కబురు: భారత్‌పై మరిన్ని సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై 25% సుంకాలను విధించిన ట్రంప్.. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తున్నందుకు టారిఫ్‌లను పెంచుతానంటూ తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ప్రకటించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్.. బహిరంగ మార్కెట్లో దాన్ని విక్రయించి.. భారీగా లాభాలను గడిస్తోందని విమర్శించారు. చమురు కొనుగోళ్లతో భారత్ నుంచి రష్యాకు ఆర్థిక వనరులు చేరుతున్నాయని, దాంతో ఉక్రెయిన్ యుద్ధం ఆగడం లేదని ఆక్షేపించారు. రష్యాతో యుద్ధం వల్ల ఎంత మంది ఉక్రెయిన్ పౌరులు చనిపోతున్నారో భారత్‌కు అవసరం లేదని, అందుకే.. ఆ దేశంపై సుంకాలను మరింతగా పెంచబోతున్నామని స్పష్టంచేశారు. ట్రంప్ హెచ్చరికలపై భారత ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. అమెరికా సుంకాలతో భారత్‌పై స్వల్ప ప్రభావం ఉంటుందని, జీడీపీ తగ్గుదల 0.2శాతాన్ని మించదని వివరించాయి. రష్యా చమురు కొనుగోలును ఆపే ప్రసక్తే లేదని తేల్చిచెప్పాయి. భారత విదేశాంగ శాఖ కూడా అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై సీరియస్ అయ్యింది. భారత్‌ను అమెరికా, ఐరోపా సమాఖ్య అన్యాయంగా లక్ష్యంగా చేసుకుంటున్నాయని విమర్శించింది. "ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత.. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతిని ప్రారంభించింది. యుద్ధం కారణంగా సంప్రదాయంగా వస్తున్న చమురు సరఫరా ఐరోపాకు మళ్లింది. ఆ సమయంలో ప్రపంచ ఇంధన మార్కెట్లలో స్థిరత్వం కోసం రష్యా చమురు కొనుగోలుకు భారత్‌ను అమెరికానే ప్రోత్సహించింది" అని వివరించింది. భారత్‌లో వినియోగదారులకు అందుబాటు ధరల్లో చమురు లభించేలా భారత్ చర్యలు తీసుకుంటోందని చెప్పింది. భారత్‌ను విమర్శిస్తున్న దేశాలు కూడా రష్యాతో వ్యాపారం చేస్తున్నాయని వివరించింది. "2024లో రష్యాతో ఐరోపా సమాఖ్య 67.5 బిలియన్ యూరోల విలువైన వాణిజ్యం జరిపింది. 2023లో సేవల రంగంలో 17.2 బిలియన్ యూరోల వాణిజ్యాన్ని కొనసాగించింది. ఈ మొత్తం విలువ భారత్‌రష్యా మధ్య జరిగే వాణిజ్యం కంటే చాలా తక్కువ. అమెరికా కూడా తన అణు పరిశ్రమ కోసం రష్యా నుంచి యురేనియం హెక్సాఫ్లోరైడ్‌ను.. ఈవీ పరిశ్రమల కోసం పల్లాడియం, ఎరువులు, రసాయనాలను దిగుమతి చేసుకుంటోంది" అని పేర్కొంది.

మొదటి పేజీ తరువాయి

## ఇది విరమణ కాదు.. విరామం మాత్రమే



ఈ కబురు: తాము 72 గంటల దీక్షకు అనుమతి కోరితే ప్రభుత్వం నాలుగు రోజులపాటు దీక్షను వాయిదా వేయాలని హైకోర్టుకు సూచించిందని.. తెలంగాణ జాగృతి క్రమశిక్షణ గల సంస్థ అని.. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ నిరాహారదీక్షను విరమిస్తున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సోమవారం ఉదయం ఆమె ఇందిరాపార్కు వద్ద 72 గంటల నిరాహార దీక్షను ప్రారంభించారు. సాయంత్రం ఆమె ధర్నా చౌక్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం నాలుగు రోజులపాటు దీక్షను వాయిదా వేయాలని కోరినందుకు హైకోర్టు దీక్షకు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ హైకోర్టుకు వెళ్తే, ప్రభుత్వం అనేక సాకులతో దీక్షకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకుందని చెప్పారు. ఇది విరమణ కాదని.. విరామం మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తిచూపుతూ బీసీల తరపున పోరాటం కొనసాగిస్తామన్నారు. సింహం ఒక అడుగు వెనక్కి వేస్తే వెనక్కి తగ్గినట్టు కాదని.. అలాగే తాము ఒక అడుగు వెనక్కి వేస్తే పది అడుగులు ముందుకు వేస్తామన్నది గుర్తు పెట్టుకోవాలన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం ఆగదని అనేక రూపాల్లో కొనసాగిస్తామన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ టైం పాస్ ధర్నాలు చేస్తున్నదని.. వాటితో సాధించేది ఏమీ లేదన్నారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు రాష్ట్రపతి వద్దకు వెళ్లి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఆర్డినెన్స్‌ను తొక్కి పెట్టిన గవర్నర్‌పై సుప్రీం కోర్టులో కేసు వేయాలన్నారు. ఢిల్లీలో టైమ్ పాస్ ధర్నాలు చేస్తే తెలంగాణ బీసీ బిడ్డలు ఊరుకోరని హెచ్చరించారు. బీసీ సంఘాలు, నాయకులతో సమాలోచనలు చేసి మరో రూపంలో పోరాటం చేస్తామన్నారు. లోకల్ బాడీల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళ్తే ఎన్నికలు ఎట్లా ఆపాలో తమకు తెలుసన్నారు.

**మేఘా కృష్ణారెడ్డిని ఎందుకు విచారించలేదు..**

పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో కేసీఆర్ పేరును 36 సార్లు ప్రస్తావించినంత మాత్రాన ఆయన తప్పు చేసినట్టు కాదని కవిత అన్నారు. అది కాంగ్రెస్ పార్టీ కమిషన్ అని తాము ధర్నా చౌక్ వేదికగానే ఎత్తిచూపామన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కమిషన్ నివేదిక పేరుతో రాజకీయాలు చేస్తున్నదన్నారు. నిపుణుల కమిటీ సూచనల మేరకు నిర్మాణాలు జరిగాయన్నారు. ప్రాజెక్టులో అత్యధిక టెండర్లు దక్కించుకున్న మేఘా కృష్ణారెడ్డిని ఎందుకు విచారించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

**42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే రణరంగాన్ని సృష్టిస్తాం**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే రణరంగాన్ని సృష్టిస్తామని కవిత తేల్చిచెప్పారు. ఇది రాజకీయ పోరాటం కాదని, బీసీల ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటమని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులో ముస్లింలకు కూడా వాటా ఉందన్న అనుమానం ఉన్నందున దాన్ని ఆపుతున్నామని బీజేపీ నాయకులు చెబుతున్నారు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లకు సపరేట్ బిల్లును పెడుతామని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించాలని సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం సోమవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌లో కవిత 72 గంటల నిరాహార దీక్ష ప్రారంభించారు. దీక్షకు వేలాది మంది ప్రజలు, ఆయా కుల సంఘాలు, ప్రజా సంఘాలు హాజరై మద్దతు ప్రకటించారు. హర్యానకు చెందిన ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ నాయకుడు, మాజీ ఉప ప్రధాని దేవీలాల్ మునిమనువడు అర్జున్ సింగ్ చౌతాలా దీక్షకు హాజరై సంఘీభావం ప్రకటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని వర్గాలు బాగునప్పుడే తెలంగాణ బాగుంటుందని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం యాథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ల కోసం వేరే బిల్లును పెట్టాలని డిమాండ్ చేశారు. అప్పుడు బీజేపీ ప్రభుత్వం బిల్లుపై సంతకం చేయకపోతే ఢిల్లీకి పోయి కూడా ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు.

## కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు.**

**సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్**



న్యూఢిల్లీ, ఈ కబురు: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ, బీజేపీకి బీఆర్ఎస్ పట్ల ప్రేమ లేకపోతే, నిష్పాక్షికంగా విచారణ జరిపించి దోషులను శిక్షించాలన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగడం వాస్తవమని, ఇంజనీర్ల వద్దే కోట్లాది రూపాయలు దొరికినప్పుడు, దానిని రూపకల్పన చేసిన వారు ఇంకెంత దోచుకున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు కేసీఆర్ అహంభావమే కారణమని ఆరోపించారు.

## బీసీ రిజర్వేషన్లపై నాటకమాడుతున్న కాంగ్రెస్

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకమాడుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు మండిపడ్డారు.**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మండిపాటు



హైదరాబాద్, ఈ కబురు: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకమాడుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం ఇష్టం లేదు గనుకే ఢిల్లీ వెళ్లి డ్రామా చేస్తోందని ఆరోపించారు. సోమవారం రాంచందర్‌రావు విలేకరులతో మాట్లాడుతూ, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తే తాము మద్దతిస్తామని ప్రకటించారు.

## టాలెంట్ వదిలేసి బొట్టుపై ట్రోల్స్

ఈ కబురు:ముఖం చూసి బొట్టు పెట్టడమనేది స్థాయీభేదాలను సూచించే సామెత! ఇప్పుడు ఆ బొట్టు అమెరికాలోనూ ఆక్షేపణీయమైంది.. సొలిసిటర్ జనరల్ పదవికి! దాంతో ఆధునిక నాగరికతకు ఆనవాలంగా భ్రమపడే అమెరికా మరొక్కసారి తన జాత్యహంకారాన్ని చాటుకుంది. భారతీయ మూలాలున్న మధుర శ్రీధరన్ అమెరికాలోని ఒహైయో రాష్ట్ర 12వ సొలిసిటర్ జనరల్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని అటార్నీ జనరల్ ఆఫీస్ ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రకటించింది. అంతే నిరసనలు, ట్రోల్స్‌తో నిండిపోయింది ఎక్స్.
మధుర ప్రజ్ఞాపాటవాల మీద సందేహంతో కాదు, ఆమె భారతీయ మూలాల మీద ఆక్షేపణ.. ఆమె పేరు, ఒంటి రంగు, పెట్టుకున్న బొట్టు మీద వ్యతిరేకతతో! 'సొలిసిటర్ జనరల్‌గా ఒక ఇండియన్ ఏంటీ? ఒహైయోలో అమెరికన్స్ కరువయ్యారా?' అంటూ ఒకరు, 'నుదుటన పర్మినెంట్ చుక్క పెట్టుకుని మరీ వచ్చిందండీ కొలువుకి' అంటూ మరొకరు, 'జాబ్స్ లేకుండా స్థానికులు అల్లాడుతుంటే ఈ విదేశీయులకు ఉద్యోగం ఏంటీ?' అంటూ ఇంకొకరు, 'బొట్టు పెట్టుకోవడం స్థానికులకు చేతకాదు కాబట్టి వాళ్లకు కొలువుల్లేమో' అంటూ వేరొకరు ఎక్స్‌లో కామెంట్లు గుప్పించారు.

ఆమెకున్న క్వాలిఫికేషన్స్, శక్తిసామర్థ్యాల గురించి మాత్రం ఎవ్వరూ మాట్లాడలేదు. అయితే.. ఆ ట్రోల్స్, కామెంట్స్‌కి జవాబుగా ఒహైయో అటార్నీ జనరల్ డేవ్ యోస్ట్ స్పందిస్తూ 'చాలామంది మధుర శ్రీధరన్ అమెరికన్ కాదనే అపోహలో ఉన్నారు. కానీ ఆమె అమెరికా పౌరులకు పుట్టిన అమ్మాయి. అమెరికా పౌరురాలే! అంతేకాదు అమెరికా పౌరుడినే పెళ్లాడారు. అన్నిటికీ మించి ఆమె చాలా బ్రిలియంట్, సొలిసిటర్ జనరల్ హోదాకు అన్ని అర్హతలున్న పర్ఫెక్ట్ అభ్యర్థి. ఆ బాధ్యతలను చక్కగా నిర్వర్తించగలరు కూడా! ఇవికాక మిమ్మల్ని ఆమె పేరు, రంగు ఇబ్బంది పెడుతున్నట్లయితే ప్రాబ్లం ఆమెలో లేదు.. మీ మెదళ్లలో ఉంది' అని పోస్ట్ చేశారు. మధుర శ్రీధరన్.. ఎమ్ఐటీ (మాసచ్యూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అండ్ కంప్యూటర్ సైన్స్ పోస్ట్‌గ్రాడ్యుయేట్. తర్వాత న్యూయార్క్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లాలో చేరి జ్యూరిస్ డాక్టర్ (జేడీ) పట్టా పొందారు. చక్కటి వాగ్ధాటి, అద్భుతమైన వాదనా పటిమ ఆమె సొంతం. ఆ ప్రతిభే ఆమెను సొలిసిటర్ జనరల్



# ఐదేళ్లలో రూ. 7.08 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతలు




ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం వరకు గడిచిన ఐదేళ్లలో కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు సుమారు రూ. 7.08 లక్షల కోట్ల విలువ చేసే జీఎస్టీ మోసాలను గుర్తించినట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇందులో దాదాపు రూ. 1.79 లక్షల కోట్లు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటీసీ) మోసాలు కూడా ఉన్నాయని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ సోమవారం పార్లమెంటుకు రూ. 2.23 లక్షల కోట్లకు వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) ఎగవేతను అధికారులు గుర్తించినట్టు డేటా చెబుతోంది. ఈ మొత్తానికి సంబంధిని 30,056 జీఎస్టీ ఎగవేత కేసులు నమోదవగా, ఇందులో సగానికి పైగా(15,283) కేసులు ఐటీసీ మోసాలకు సంబంధినవిగా, విలువ పరంగా రూ. 58,772 కోట్ల వరకు ఉంది.

అంతకుముందు 2023-24లో రూ. 2.30 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతలు జరిగాయి, మోసాలు ఉన్నాయి. 2023లో రూ. 1.32 లక్షల కోట్లు, 2022లో రూ. 73,238 కోట్లు, 2021లో రూ. 49,384 కోట్ల జీఎస్టీ ఎగవేతలను అధికారులు గుర్తించారు. జీఎస్టీ సంబంధిత మోసాలను గుర్తించడానికి 2020లో ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. అప్పటి నుంచి ఈ మోసాలను అధికారులు గుర్తిస్తారు. ఈడీ, సీబీఐ, డీఆర్ఐ, డీజీజీఐ సంస్థల మధ్య ఉన్న సమన్వయం గుర్తిస్తున్నట్టు అధికారులు తెలిపారు. వీటిని అరికట్టేందుకు అనేక చర్యలు కూడా తీసుకున్నారు. ఈ-వే బిల్లులు, రిజిస్ట్రేషన్ల తనిఖీలు, జీఎస్టీ రిటర్నుల ధృవీకరణ, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ క్లెయిమ్‌లపై పరిమితి ద్వారా జీఎస్టీ ఎగవేతలను నిలువరిస్తున్నారు. ఈ కారణంగానే దేశ జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయి.

# లాభాల్లో ముగిసిన సూచీలు.. 24,700 ఎగువన నిఫ్టీ





ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు; మెటల్, ఐటీ, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా జులై నెలకు సంబంధించి అమెరికా జాబ్స్ డేటా ఊహించిన దానికంటే తక్కువగా వచ్చింది. దీంతో అమెరికా ఫెడ్ సెప్టెంబర్‌లో వడ్డీ రేట్లలో కోత విధిస్తుందన్న అంచనాలు మన మార్కెట్లలో జోష్ నింపాయి. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే ఆ మేర అక్కడి బాండ్లపై రాబడి తగ్గడంతో పాటు, డాలర్ కూడా బలహీన పడుతుంది. ఇది భారత్ వంటి వర్ధమాన మార్కెట్లకు లాభించే అంశం. ఈ క్రమంలోనే మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4.5 లక్షల కోట్లు పెరిగి రూ.449 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 80,765.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,599.91) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,093.19 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 418.81 పాయింట్ల లాభంతో 81,018.72 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 157.40 పాయింట్ల లాభంతో 24,722.75 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.70గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టాటా స్టీల్, బీఈఎల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.84 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3406 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# పేటీఎంలో మొత్తం వాటా విక్రయిస్తున్న యాంట్ గ్రూప్




దేశీయ ఫిన్‌టెక్ కంపెనీ పేటీఎంలో ఉన్న మిగిలిన వాటాను విక్రయించడం ద్వారా చైనాకు చెందిన యాంట్ గ్రూప్ పూర్తిగా నిష్క్రమించాలని భావిస్తోంది. బ్లాక్ డీల్స్ ద్వారా యాంట్ గ్రూప్ తనకున్న 5.4 శాతం వాటాను విక్రయించనుంది. ఈ ప్రక్రియను గోల్డ్‌మాన్ శాక్స్ ఇండియా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా నిర్వహించనుంది. ఈ వాటా విలువ రూ. 3,800 కోట్లకు చేరుకోవచ్చు. ఒక్కో షేర్ ధరను ఫ్లోర్‌ప్రైస్ రూ. 1,020తో విక్రయించనున్నట్టు సమాచారం. పేటీఎం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ నుంచి గత రెండేళ్లలో అనేక పెట్టుబడి సంస్థలను కోల్పోయింది.




స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం, వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాథ్‌వే, జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ ఇదివరకు తమ వాటాలను విక్రయించాయి. ఇక, యాంట్ గ్రూప్ సైతం 2023లో 10.3 శాతం, ఈ ఏడాది మే నెలలో 4 శాతం వాటాలను అమ్మేసింది. ఇప్పుడు మిగిలిన వాటాలను కూడా విక్రయించేస్తోంది. అయితే, దీనికి సంబంధించి పంపిన మెయిల్స్‌కు యాంట్ గ్రూప్ గానీ, పేటీఎం గానీ స్పందించలేదు. సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి పేటీఎం షేర్ ధర స్వల్ప లాభంతో రూ. 1,079.90 వద్ద ముగిసింది.

# 'విదేశీ డిగ్రీల కోసం భారీగా అప్పులా?'.. జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు ఆందోళన




విదేశీ డిగ్రీల కోసం పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవడంపై జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు ఆందోళన వ్యక్తంచేశారు. రుణాల విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అమెరికాలో జాబ్ మార్కెట్ నెమ్మదించడం, ఇమిగ్రేషన్ విధానాల కారణంగా అవస్థలు పడుతున్న ఓ భారతీయ ఐటీ విద్యార్థి ఉదంతాన్ని ప్రస్తావించారు. ఈమేరకు ఆయన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు.''ఇటీవల ఓ విద్యార్థి నుంచి నాకు కాల్ వచ్చింది. అతడు అమెరికాలో చదువుల కోసం 12 శాతం వడ్డీకి సుమారు రూ.70 లక్షలు రుణం తీసుకున్నాడు. అక్కడో చిన్న కాలేజీలో మాస్టర్ డిగ్రీ చదువుకున్నాడు. ఇప్పుడు అక్కడి జాబ్ మార్కెట్ ఆశించిన స్థాయిలో లేదు. మరీ ముఖ్యంగా విదేశీ విద్యార్థులకు ఉద్యోగం దొరకడం చాలా కష్టంగా ఉంది. త్వరలో ఆ విద్యార్థి తీసుకున్న రుణానికి ఈఎంఐ కూడా మొదలైపోతుంది'' అంటూ ఆ విద్యార్థి పరిస్థితిని పోస్ట్ చేశారు. ఆ కాల్ తనను ఎంతో కలవరపరిచిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు, భారతీయ కంపెనీలకు కూడా శ్రీధర్ వెంబు కీలక విజ్ఞప్తి చేశారు.

''విదేశీ డిగ్రీల కోసం భారీగా రుణాలు తీసుకొనే విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండండి. భారత్‌లోనైనా సరే పెద్ద మొత్తంలో రుణం తీసుకోవడమూ తెలివైన నిర్ణయం కాదు. చదువుల పేరుతో యువ భారతం అప్పుల ఊబిలో కూరుకుపోకూడదు. కంపెనీలు కూడా విద్యార్థులకు డిగ్రీలు అడగడం కాకుండా.. ట్రైనింగ్ ప్రోగ్రాములపై ఖర్చు చేయడం మంచిది. మా వరకు ట్రైనింగ్, నైపుణ్యాభివృద్ధిపై ఖర్చు చేస్తున్నాం. ఇతర కంపెనీలు కూడా అదే పని చేస్తాయని భావిస్తున్నా. అప్పుడే యువత అప్పుల ఊబిలో కూరుకుపోకుండా చూడగలం'' అని శ్రీధర్ వెంబు పేర్కొన్నారు.ఏఐ యుగంలో పరిస్థితులు ఎప్పుడు, ఎలా ఉంటాయో చెప్పడం కష్టమని శ్రీధర్ పేర్కొన్నారు. అందుకే లేఆఫ్‌లు వంటి పరిస్థితులు తలెత్తకుండా తమ కంపెనీ నియామకాల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నామని చెప్పారు. శ్రీధర్ వెంబు పోస్ట్‌పై పలువురు కామెంట్లు పెట్టారు. ఆయన అభిప్రాయంతో ఏకీభవించారు. జాబ్ మార్కెట్ గురించి అర్థం చేసుకోకుండా విదేశీ చదువుల మోజులో పడిపోతున్నారని పేర్కొంటున్నారు. ఈ విషయంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# ఫుట్‌పాత్‌పై పడుకున్న టీసీఎస్ ఉద్యోగి.. స్పందించిన కంపెనీ



ప్రస్తుతం ఐటీ రంగంలో ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉంది. ఎప్పుడు ఉద్యోగం ఊడుతుందో తెలియని ఆందోళనతో కొందరు బిక్కుబిక్కుమంటుంటే, మరికొంతమంది జీతాలు రాక ఇబ్బందిపడుతున్నారు. తాజాగా పూణేలోని ఓ టీసీఎస్ ఉద్యోగి ఇలాంటి దుస్థితినే ఎదుర్కోవాల్సి వచ్చింది. సౌరభ్ మోరె అనే ఉద్యోగి పెండింగ్‌లో ఉన్న తన జీతం జమ చేయాలని డిమాండ్ చేస్తూ కంపెనీ బయట ఫుట్‌పాత్‌పై నిరసనకు దిగాడు. జీతం రాక తిన డానికి కూడా డబ్బు లేదని పేర్కొంటూ అతను ఓ లేఖను పక్కనే పెట్టుకున్నాడు. 'తన ఆర్థిక పరిస్థితి గురించి జూలై 29న టీసీఎస్ సహ్యాద్రి పార్క్ ఆఫీసులో వివరించాను. తన ఐడీ టీసీఎస్ సిస్టమ్స్‌లో యాక్టివ్‌గా లేదని కూడా తెలియజేశాను. తనకు జీతం అందలేదనే విషయాన్ని జూలై 30 జరిగిన సమావేశంలోనూ చెప్పాను. జీతం రాకపోతే బయటే పడుకోవాల్సి వస్తుందని కంపెనీ హెచ్‌ఆర్‌కు స్పష్టం చేశాను. అయినప్పటికీ స్పందన లేదు. అందుకే తాను ఫుట్‌పాత్‌పైనే పడుకుంటున్నాను' అని లేఖలో వివరణ ఇచ్చాడు. జీతం రావడంలో ఆలస్యానికి నిరసనగా సదరు ఉద్యోగి బయట నిద్రిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై స్పందించిన ఐటీ ఉద్యోగుల కోసం ఫోరం (ఎఫ్ఐటీఈ).. పెండింగ్ జీతం కోసం పూణే కార్యాలయం బయట నిరసన తెలుపుతున్న టీసీఎస్ ఉద్యోగికి సంఘీభావం తెలుపుతున్నాం. ఇంత దారుణమైన పరిస్థితుల్లో తన నిరసనను వినిపించిన ఉద్యోగి ధైర్యం ప్రశంసనీయమని పేర్కొంది. దీనిపై కార్మిక మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలని కోరారు.

స్పందించిన టీసీఎస్

ఈ ఘటనపై ఐటీ సేవల సంస్థ టీసీఎస్ స్పందించింది. సదరు ఉద్యోగి గురించి వివరాలు తెలుసుకున్నాం. అయితే, ఆ ఉద్యోగి ఆఫీసుకు సమాచారం లేకుండా గైర్హాజరు కావడం వల్ల జీతం నిలిపేసినట్టు స్పష్టం చేసింది. స్టాండర్డ్ ప్రొసీజర్ ప్రకారం, సమీక్షించిన సమయంలో ఉద్యోగి ఆఫీసుకు వెళ్లని కాలానికి సంబంధించిన జీతం ఆగిందని వెల్లడించింది. ప్రస్తుతం అతనికి వసతి కల్పించాం. ఈ అంశాన్ని న్యాయమైన, సరైన పద్ధతిలో పరిష్కరించేలా చూస్తున్నామని పేర్కొంది.



# మొటిమలు పోవాలంటే.. తమన్నా చెప్పిన చిట్కా ఇదే!

'అందమైన ప్రేమరాణి లేత బుగ్గపై.. చిన్న మొటిమ కూడా ముత్యమేలే..' అని ఓ సినీ కవి గొప్పగా రాశారు. అయినప్పటికీ కేవలం మిల్లీమీటర్ ఉండే పింపుల్..! మన మనసంతా భారంగా మారుస్తుంది. ఆ మొటిమల వల్ల తమ అందం తరిగిపోతుందని ముఖ్యంగా యువత ఉక్కిరిబిక్కిరవుతుంది. అవి తగ్గడం కోసం వంటింటి చిట్కాలు, డెర్మటాలజిస్టు అపాయింట్‌మెంట్లు, క్రీములు, సబ్బులు... ఇలా అన్ని విధాలా ప్రయత్నిస్తుంటారు. అయితే ఇలాంటి వారికోసం మిల్క్ బ్యూటీ తమన్నా భాటియా ఓ సహజ సిద్ధమైన చిట్కా గురించి ఇటీవల ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచుకున్నారు. అయితే అది కాస్త అసాధారణంగా ఉండటంతో చర్చనీయంగా మారింది. ఆమె ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చర్మ సౌందర్యం గురించి మాట్లాడారు. మొటిమలకు ఉదయపు ఉమ్మి.. అద్భుతంగా పనిచేస్తుందన్నారు. 'ఉమ్మితో మొటిమలను నివారించుకోవచ్చు. అంటే.. ముఖ్యంగా ఉదయాన వచ్చే ఉమ్మితో పింపుల్స్ సమస్య నుంచి ఎంచక్కా బయటపడొొచ్చు' అని చెప్పారు. అలాగే దీని వెనక ఓ సైంటిఫిక్ రీజన్ కూడా ఉందంటూ వివరించారు.'దీని వెనక సైన్స్ ఉంది. ఎలా అంటే.. మనం ఉదయం నిద్ర లేవగానే మన నోట్లోని సలైవా(ఉమ్మి)లో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అవి మొటిమలతో పోరాడతాయి. అయితే నేను డాక్టర్‌ని కాదు. కానీ ఇది నా పర్సనల్ చిట్కా. మొటిమల విషయంలో ఇది వర్కౌట్ అవుతుందని నేను నమ్ముతున్నా. మనం నిద్రలేచేటప్పటికే మన శరీరం చాలా యాంటీ బ్యాక్టీరియల్ ఎలిమెంట్స్‌ను నోట్లో తయారు చేసుకుంటుంది. మేల్కొన్న తర్వాత మన కంట్లో, ముక్కులోనూ మ్యూకస్ ఉంటుంది. అలాగే అప్పటికింకా మనం బ్రష్ చేసి ఉండం కాబట్టి.. మన నోరు చాలా రకాలైన బ్యాక్టీరియాతో యుద్ధం చేసి ఉంటుంది. మనం గనక ఆ ఉదయపు ఉమ్మిని మొటిమ మీద రాస్తే.. అది వెంటనే మానిపోయేలా చేస్తుంది' అని ఆమె వివరించారు. అలాగే ఇతర చర్మ సంరక్షణ విధానాల గురించి కూడా ఆమె కొన్ని సూచనలు చేశారు. 'నేను 24, 25 ఏళ్ల వయసు నుంచే చర్మ సంరక్షణ కోసం శ్రద్ధ తీసుకుంటున్నాను. అలాగే వృద్ధాప్య ఛాయలను తగ్గించుకోవాలనుకుంటే.. 25 సంవత్సరాల వయసు నుంచే యాంటీ ఏజింగ్ క్రీమ్‌లను ఉపయోగించడం మంచిది. ఆ ఏజ్ నుంచే ఇలా చేస్తే.. తప్పకుండా ఫలితం కనిపిస్తుంది' అని ఆమె తన అభిమానులకు సలహా ఇచ్చారు. తమన్నా.. టాలీవుడ్‌లో ఇటీవల 'ఓదెల 2'లో అఘోరీ పాత్రలో తన నటనతో మెప్పించారు. అలాగే బాలీవుడ్‌లో 'రైడ్ 2'లో 'నషా' అనే సాంగ్‌లో తళుక్కున మెరిశారు.







## కూలీ'లో నా వీడియో లీక్.. మనుషులు ఇంత క్రూరంగా ఉంటారా?: నాగార్జున


హైదరాబాద్: సినిమా సెట్స్‌కు వెళ్లాక బోర్ కొట్టకుండా ఉండాలంటే, ఎప్పటికప్పుడు ప్రయోగాత్మక పాత్రలు చేయాలని నటుడు నాగార్జున అన్నారు. ఆయన కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం 'కూలీ' . రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. ఆగస్టు 14న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో 'కూలీ' ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునతో పాటు దర్శకుడు లోకేశ్ కనగరాజ్, సత్యరాజ్, శ్రుతి హాసన్ తదితరులు పాల్గొన్నారు.
'కూలీ' గురించి నాగార్జున ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ''నిన్నేపెళ్లాడతా' చేసిన తర్వాత 'అన్నమయ్య' చేస్తుంటే.. 'ఇప్పుడెందుకు ఇలాంటి సబ్జెక్ట్' అని అందరూ వెనక్కి లాగే ప్రయత్నం చేశారు. సెట్‌కు వెళ్లాక బోర్ కొట్టకూడదంటే, అప్పుడప్పుడు వైవిధ్యమైన పాత్రలు చేయాలి. నా కెరీర్‌లో చాలా ప్రయోగాలు చేశా. చాలా దెబ్బలు తిన్నా. మంచి విజయాలూ అందుకున్నా. ఒకరోజు లోకేశ్ నన్ను కలిసి 'మీరు విలన్‌గా చేస్తానంటే మీకో కథ చెబుతా. లేదంటే కాసిన్ని సినిమా కబుర్లు చెప్పి టీ తాగి వెళ్లిపోతా' అన్నాడు. ఆయన 'ఖైదీ' చూసిన తర్వాత ఎప్పటికైనా ఈ దర్శకుడితో పనిచేయాలని బలంగా అనుకున్నా. ఆ కోరికే అతడిని నాకు దగ్గర చేసింది. 'కూలీ' కథ చెప్పిన తర్వాత నాకు చాలా ఆసక్తిగా అనిపించింది. 'రజనీ సర్ ఈ కథ ఒప్పుకొన్నారా' అని అడిగా. ఎందుకంటే ఈ కథలో 'సైమన్' పాత్ర నిజంగా హీరోలాంటిది''‘‘ఇన్నేళ్ల నా కెరీర్‌లో మొదటిసారి లోకేశ్ కథ చెబుతుంటే రికార్డు చేసుకున్నా. ఇంటికి వెళ్లాక మళ్లీ మళ్లీ విన్నా. నాకు అనిపించిన కొన్ని మార్పులు చెప్పా. మరొకరైతే, తేలిగ్గా తీసుకుంటారు. లేదంటే ఆ మూవీ నుంచి నన్ను తప్పించేవారు. కానీ, నేను చెప్పిన సూచనలను పరిగణనలోకి తీసుకుని 'సైమన్' పాత్రను లోకేశ్ డెవలప్ చేసిన విధానం నాకు నచ్చింది. రజనీ సర్ చెప్పినట్లు ఎప్పుడూ మంచి వాళ్లగానే సినిమాలో నటిస్తే బాగుండదు కదా (నవ్వులు). వైజాగ్‌లో మా ఫస్ట్ షూట్ జరిగింది. రెండో రోజు షూటింగ్ సందర్భంగా రికార్డు చేసిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. అది చూసి 'మనుషులు ఇంత క్రూరంగా ఉంటారా?' అనిపించింది.
''సెట్‌లో లోకేశ్ చాలా కూల్‌గా ఉంటారు. ప్రతి ఒక్కరిపైనా సహానుభూతితో వ్యవహరిస్తారు. ఆయనలో ఉన్న మంచి లక్షణం అదే. అందుకే లోకేశ్‌తో సినిమా చేసేందుకు అందరూ ఆసక్తి చూపిస్తారు. ఈ సినిమాను నిర్మించిన సన్ పిక్చర్స్ ఖర్చు చేయడానికి ఏమాత్రం వెనకడుగు వేయదు. కానీ, వాళ్లు ఇచ్చిన బడ్జెట్‌లో రూ.5కోట్లు మిగిల్చి మరీ లోకేశ్ సినిమా పూర్తి చేశాడు. షూట్ సమయంలో ఆరు కెమెరాలతో పనిచేస్తాడు. చాలా వరకూ సన్నివేశాలు సింగిల్ టేక్‌లో ఓకే అయిపోయేవి. సినిమా కట్ వెర్షన్ చూసి డబ్బింగ్ చెబుతుంటే ఇంత బాగా నటించామా? అనిపించింది. నాకు మూవీలో నెగెటివ్ రోల్ ఇచ్చినా ఈ పాత్ర చేసిన అనుభూతి పాజిటివ్‌గా ఉంది''‘‘సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్, ఉపేంద్ర అందరూ చాలా చక్కగా నటించారు. ఈ షూటింగ్ సమయంలో రజనీ సర్ స్వయంగా వచ్చి నన్ను కలిసి మాట్లాడారు. అది ఆయన గొప్పదనం. నన్ను కలిసినప్పుడు కొద్దిసేపు అలాగే చూస్తూ ఉండిపోయారు. 'మీరు ఇలా ఉన్నారని తెలిస్తే (ఫిట్‌గా) మన సినిమాలో నాగార్జున వద్దని లోకేశ్‌కు చెప్పేవాడిని' అని సరదాగా అన్నారు. ఆయనతో కూర్చొని మాట్లాడటం అద్భుతం. ఆయన నటన, స్టైల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్నేళ్ల తర్వాత, ఇన్ని సినిమాలు చేసినా కూడా రజనీ సర్ పక్కకు వెళ్లి డైలాగ్స్ ప్రాక్టీస్ చేస్తారు. చేయడమే కాదు, కొత్తగా చేసేందుకు ప్రయత్నిస్తారు. థాయ్‌లాండ్‌లో 17 రోజుల పాటు రాత్రి పూట యాక్షన్ సీక్వెన్స్ తీశాం. దాదాపు 350మందికి పైగా చాలా కష్టపడ్డాం. చివరి రోజు మొత్తం అందరినీ రజనీ సర్ పిలిచి తలో ఒక ప్యాకెట్ ఇచ్చి 'ఇంటికి వెళ్లేటప్పుడు పిల్లలకు ఏమైనా తీసుకెళ్లండి' అన్నారు. అంత మంచి హృదయం ఉన్న వ్యక్తి ఆయన. ఇక అనిరుధ్ మ్యూజిక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వరుసగా హిట్స్ ఇస్తూనే ఉన్నాడు'' అని నాగార్జున అన్నారు.
ఈ సందర్భంగా 'మీకు విలన్‌గా నటించడం సులభమా? కష్టమా?' అని అడగ్గా, 'విలన్‌గా చేయడమే చాలా ఈజీ. ఎందుకంటే మనం ఇష్టం వచ్చినట్లు చేయొచ్చు కదా' అని నవ్వులు పంచారు. ఆయన నటించిన చిత్రాల పేర్లు 'కూలీ'లో ఎవరెవరికి ఏవి సరిపోతాయోనని అడగ్గా.. కిల్లర్ సైమన్ (నాగార్జున), సూపర్ లోకేశ్; డాన్ రజనీకాంత్; క్రిమినల్ సత్య రాజ్ (అయితే మంచి క్రిమిన ల్); గీతాంజలి శ్రుతి హాసన్ అంటూ సమాధానం ఇచ్చారు.



## గుడ్ న్యూస్ ప్రకటించిన మెగాస్టార్.. ఎమోషనల్ ట్వీట్ వైరల్..

# ఉపాసనకు కంగ్రాట్స్ చెబుతున్న నెటిజన్లు

మెగా కోడలు ఉపాసన గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. ఆమె సినిమాల్లో నటించనప్పటికీ సోషల్ మీడియా ద్వారా ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. ఓ వైపు కూతురు క్లిన్‌కారా బాధ్యతలు చూసుకుంటూనే బిజినెస్‌లు రన్ చేస్తోంది. తాజాగా, ఉపాసన రాష్ట్ర స్పోర్ట్స్ హబ్‌కు కో-ఛైర్‌పర్సన్‌గా తెలంగాణ ప్రభుత్వం ఉపాసనను నియమించింది. ఈ విషయాన్ని తెలుపుతూ మెగాస్టార్ చిరంజీవి ఇంట్రెస్టింగ్ ట్వీట్ పెట్టారు. "మా కోడలు ఉపాసన ఇప్పుడు తెలంగాణ స్పోర్ట్స్ హబ్‌కు కో-ఛైర్‌పర్సన్‌గా గౌరవప్రదమైన పదవిలో నియమించడం సంతోషంగా ఉంది.
ఇది గౌరవం అనడం కంటే కూడా బాధ్యతను పెంచిందని చెప్పాలి. ఉపాసన నీకున్న నిబద్ధత, ఫ్యాషన్‌తో క్రీడల్లో దాగి ఉన్న అపార ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తారని, ప్రతిభావంతులను అగ్ర స్థాయిలో నిలబెట్టడానికి త విధి విధానాలను రూపొందించడంలో నీ వంతు కృషి చేస్తావని ఆశిస్తున్నాను. సదా నీకు దేవుడు దీవెనలు ఉంటాయ భావిస్తున్నాను" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అది చూసిన నెటిజన్లు మెగా కోడలికి కంగ్రాట్స్ చెబుతున్నారు.





## 6 దేశాలు.. 23 సెట్స్.. అడివి శేష్ 'జీ2' రిలీజ్ ఎప్పుడంటే?



తాను హీరోగా నటిస్తున్న 'జీ 2' (G2) మూవీ అప్‌డేట్ ఇచ్చారు అడివి శేష్ . విడుదల తేదీని ప్రకటిస్తూ పలు ఆసక్తికర సంగతులు పంచుకున్నారు. 6 దేశాలు, 23 సెట్స్, దాదాపు 150 రోజులకుపైగా షూటింగ్.. అని ఈ సినిమా చిత్రీకరణ వివరాలు వెల్లడించారు. ఈ మూవీ 2026 మే 1న తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీలో విడుదల కానుందని తెలిపారు.
2018లో విడుదలై ప్రేక్షకులను థ్రిల్ చేసిన స్పై యాక్షన్ ఫిల్మ్ 'గూఢచారి'కి సీక్వెల్‌గా రూపొందుతోంది 'జీ 2'. లేటెస్ట్ మూవీకి వినయ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో శేష్ సరసన వామికా గబ్బీ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు.



# ఇంగ్లాండ్‌తో ఐదో టెస్టు..
# ఉత్కంఠ పోరులో భారత్‌దే విజయం





లండన్: ఇంగ్లాండ్‌తో ఉత్కంఠభరితంగా సాగిన ఐదో టెస్టులో టీమ్‌ఇండియా సంచలన విజయం సాధించింది. 374 పరుగుల లక్ష్యఛేదనలో హ్యారీ బ్రూక్ (111), జో రూట్ (105) శతకాలు బాదడంతో ఇంగ్లాండ్ ఒకదశలో 301/3తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. అయినా, భారత బౌలర్లు వెరవలేదు. ఏ మాత్రం అధైర్యపడకుండా అద్భుతంగా పోరాడారు. ఒక్కో వికెట్టూ పడగొడుతూ ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టారు. ఆఖరి రోజూ మరింత విజృంభించి ఇంగ్లాండ్ చేతిలోంచి మ్యాచ్‌ను లాగేసుకున్నారు. ఫలితంగా ఇంగ్లాండ్ గడ్డపై భారత జట్టు మరుపురాని విజయం అందుకుని అండర్సన్-తెందూల్కర్ ట్రోఫీని 2-2తో ముగించింది. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్ల పోరాటం టెస్టు క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందనడంలో సందేహం లేదు.

ఓవర్‌నైట్ స్కోరు 339/6తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్ 367 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లాండ్ విజయానికి 35 పరుగులు అవసరం కాగా.. ఆట ప్రారంభమయ్యాక తొలి ఓవర్‌లోనే జేమీ ఒవర్టన్ (9) రెండు ఫోర్లు బాదాడు. అయితే, సిరాజ్ వరుస ఓవర్లలో జేమీ స్మిత్ (2), ఒవర్టన్‌ను పెవిలియన్‌కు పంపి ఇంగ్లాండ్‌ను దెబ్బతీశాడు. కాసేపటికే జోష్ టంగ్ (0)ని ప్రసిద్ధ్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. అప్పటికి ఇంగ్లాండ్ స్కోరు 357/9. ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన క్రిస్ వోక్స్ భుజానికి పట్టితోనే బ్యాటింగ్ చేయడానికి మైదానంలోకి వచ్చాడు. అయితే, వోక్స్ ఒక్క బంతిని కూడా ఎదుర్కోలేదు. సిరాజ్ బౌలింగ్‌లో అట్కిన్సన్ సిక్స్ కొట్టడంతో మ్యాచ్ మరింత ఉత్కంఠగా మారింది. మళ్లీ బంతి అందుకున్న సిరాజ్.. అట్కిన్సన్ క్లీన్‌బౌల్డ్ చేసి ఐదు వికెట్లు పూర్తి చేసుకోవడంతోపాటు ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. ప్రసిద్ధ్ కృష్ణ 4, ఆకాశ్ దీప్ ఒక వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 224, ఇంగ్లాండ్ 247 పరుగులకు ఆలౌటయ్యాయి. రెండో ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా 396 పరుగులు చేసింది.

**మళ్లీ హీరో అయ్యాడు**

నాలుగో రోజు ఆట సందర్భంగా సిరాజ్ ఓ పొరపాటు చేశాడు. 19 పరుగుల వద్ద బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌ను సిరాజ్ చేజార్చాడు. మ్యాచ్‌లో ఇదే కీలక మలుపు. తర్వాత బ్రూక్ చెలరేగిపోయి శతకం చేశాడు. అయితే, చివరి రోజు సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేసి మళ్లీ భారత జట్టు విజయానికి బాటలుపరిచి హీరో అయ్యాడు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఇంగ్లాండ్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. ఆఖరి రోజు 4.1 ఓవర్లు బౌలింగ్ చేసిన సిరాజ్ తొమ్మిదే పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు.రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 9 వికెట్లు పడగొట్టిన సిరాజ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. శుభ్‌మన్ గిల్, హ్యారీ బ్రూక్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచారు.ఈ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో గెలిచింది. 2004లో ఆస్ట్రేలియాపై 13 రన్స్ తేడాతో విజయం సాధించింది.

# సిరాజ్‌కు తెలంగాణ డీజీపీ అభినందనలు

లండన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టెస్టులో భారత జట్టు అద్భుత విజయం సాధించింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఆరు పరుగుల తేడాతో ఇండియా గెలుపొందింది. భారత బౌలర్లు ఏ మాత్రం అధైర్యపడకుండా అద్భుతంగా పోరాడారు. ఒక్కో వికెట్టూ పడగొడుతూ ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టారు. ఆఖరి రోజూ మరింత విజృంభించి ఇంగ్లాండ్ చేతిలోంచి మ్యాచ్‌ను లాగేసుకున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో మహ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించారు. కీలక మ్యాచ్‌లో ఏకంగా ఐదు వికెట్లు తీసి ఇంగ్లాండ్ గడ్డపై భారత జట్టు మరుపురాని విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. అయితే.. సిరాజ్ ఆటతీరుపై తెలంగాణ డీజీపీ జితేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'డీఎస్పీ సిరాజ్ అద్భుతంగా పోరాడారు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. భవిష్యత్‌లో జట్టు మరిన్ని విజయాలు అందించాలి. ప్రతీ విజయంలో ఆయన కీలక పాత్ర పోషించాలి. ఇవాళ మ్యాచ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఐదు వికెట్లు తీసి జట్టును గెలిపించిన సిరాజ్‌కు అభినందనలు' అని డీజీపీ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.



## బుమ్రాకు రెస్ట్ ఇవ్వడానికి వర్క్‌లోడ్ కారణం కాదా?.. బయటపడిన అసలు విషయం



టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్‌తో ఐదో టెస్టు ఆడని విషయం తెలిసిందే. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే బుమ్రా మూడు టెస్టులే ఆడతాడని టీమ్ మేనేజ్‌మెంట్ తెలిపింది. నాలుగో టెస్టుతోనే అతను ఆడాల్సిన మూడు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. దీంతో పనిభారం కారణంగా ఐదో టెస్టుకు అతనికి విశ్రాంతినిచ్చారు. ఓవల్ టెస్టు ఆడకపోవడానికి వర్క్‌లోడే కారణమని అందరూ అనుకున్నారు. కానీ, అసలు కారణం అది కాదని తెలుస్తోంది. బుమ్రా గాయపడినట్టు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అతను మోకాలి గాయంతో బాధపడుతున్నట్టు సదరు కథనాలు తెలిపాయి. 'దురదృష్టవశాత్తు బుమ్రా మోకాలి గాయంతో బాధపడుతున్నాడు. అయితే ఆ గాయం అంత పెద్దదేమీ కాదు. సర్జరీ అవసరం లేదు. ప్రస్తుతం బీసీసీఐ మెడికల్ టీమ్ అతన్ని పర్యవేక్షిస్తుంది. స్కానింగ్ రిపోర్ట్స్ కోసం ఎదురుచూస్తున్నాం'అని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపినట్టు సదరు కథనాలు పేర్కొన్నాయి.

అయితే, బుమ్రా గాయాన్ని టీమ్ మేనేజ్‌మెంట్ గోప్యంగా ఉంచడంలో ఆంతర్యమేంటని నెటిజన్లు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. పనిభారం కారణంగా విశ్రాంతి ఇవ్వడంలో ఎవరికి సందేహాలు లేవు. కానీ, జట్టు నుంచి రిలీజ్ చేయడంతో అనుమానాలు తలెత్తాయి. ఏ ప్లేయరైనా తుది జట్టులో లేకపోయినా పర్యటన ముగిసే వరకు జట్టుతోనే ఉంటాడు. కానీ, బుమ్రా విషయంలో మాత్రం అలా జరగలేదు. అందుకు కారణం బుమ్రా గాయపడటమే అని తాజా కథనాలు పేర్కొన్నాయి. వచ్చే నెలలో ఆసియా కప్, ఆ తర్వాత వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ నేపథ్యంలోనే బుమ్రా విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ రిస్క్ తీసుకోలేదని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఆసియా కప్ నాటికి అతను కోలుకుంటాడా?అన్నది ప్రశ్నార్థకం. ఇంగ్లాండ్ పర్యటనలో మూడు టెస్టుల్లో బుమ్రా 14 వికెట్లు తీశాడు.



## సీనియర్లు లేకున్నా ఇరగదీశారు..
## అదే ఆ మ్యాచ్ గెలిచి ఉంటే!



**'సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్ అయిపోయారు. అశ్విన్ కూడా లేడు. జస్‌ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడతాడు. ఇంకేముంది ఇంగ్లాండ్ గడ్డపై భారత్ సిరీస్‌ను కోల్పోయడం ఖాయం'.. ఇంగ్లాండ్ సిరీస్‌కు ముందు చాలామంది మదిలో మెదిలిన మాటలవి. కానీ, పాత, కొత్త ఆటగాళ్ల కలయికతో ఉన్న భారత జట్టు ఇంగ్లాండ్ గడ్డపై అంచనాలకు మించి రాణించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. దాదాపు అన్ని మ్యాచ్‌ల్లో ఎక్కువ సెషన్లపాటు టీమ్‌ఇండియాదే పైచేయి. కొన్ని తప్పిదాలతో రెండు మ్యాచ్‌లను చేజార్చుకున్నా.. ఆఖరి మ్యాచ్‌లో కీలక ఆటగాళ్లు పంత్, బుమ్రా లేకున్నా సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో ఆరు పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 2-2తో సంతృప్తికరంగా ముగించింది. ఆటగాళ్ల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది.**

సంధి దశలో జట్టు పగ్గాలు చేపట్టిన 'ప్రిన్స్' తొలి పరీక్షలోనే ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యాడు. ఇటు ఆటగాడిగా.. అటు కెప్టెన్‌గా అదరగొట్టాడు. గిల్ లార్డ్స్‌లో మినహా అన్ని మ్యాచ్‌ల్లో బ్యాట్‌తో అదరగొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో డబుల్ సెంచరీ బాది ఆ మైదానంలో భారత్‌కు తొలి విజయం సాధించడంలో కీ రోల్ ప్లే చేశాడు. అన్ని మ్యాచ్‌ల్లో కలిపి 754 పరుగులు చేసిన భారత కెప్టెన్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఉన్న జట్టులో ఉన్న సీనియర్లుగా ఉన్న కేఎల్ రాహుల్ నిలకడగా 500కుపైగా పరుగులు చేశాడు. ఇక, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా వయసు పెరుగుతున్నకొద్దీ ఆటలో జోరు పెంచుతున్నాడు. మిడిలార్డర్‌లో నిలదొక్కుకుని కీలక పరుగులు రాబట్టాడు. 10 ఇన్నింగ్స్‌ల్లో 516 పరుగులు చేసిన జడ్డూ.. 7 వికెట్లూ పడగొట్టాడు. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్టులో జడేజా, సుందర్ శతకాలు బాది భారత్‌కు ఓటమిని తప్పించి మ్యాచ్ డ్రాగా ముగియడంలో కీలకపాత్ర పోషించారు.

ఫిట్‌నెస్ సమస్యల కారణంగా బుమ్రా మూడు మ్యాచ్‌లే (14 వికెట్లు) ఆడగా.. సిరాజ్ మిగిలిన మ్యాచ్‌ల్లో సిరాజ్ పేస్ దళాన్ని ముందుండి నడిపించాడు. ఈ హైదరాబాదీ పేసర్ 5 మ్యాచ్‌ల్లో కలిపి ఏకంగా 185.3 ఓవర్లు వేశాడు. సిరీస్‌లో ఇదే అత్యధికం. లార్డ్స్, ఓవల్‌లో టెస్టుల్లో 5 వికెట్ల ఘనత సాధించిన సిరాజ్.. మొత్తం 23 వికెట్లతో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఐదో టెస్టు రెండో టెస్టులో సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆఖరి రోజు వరుసగా వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ప్రసిద్ధ్ కృష్ణ (14 వికెట్లు) ఆకాశ్ దీప్ (13 వికెట్లు) తమ వంతు సహకారం అందించారు. కాస్తంత అదృష్టం తోడైతే లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో భారత్ గెలిచేదే. 193 పరుగుల లక్ష్యఛేదనలో.. 22 పరుగుల తేడాతో ఓడింది. రవీంద్ర జడేజా (61*; 181 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) గొప్పగా పోరాడినా జట్టును గెలుపుతీరాలకు చేర్చలేకపోయాడు. ఆఖర్లో సిరాజ్ దురదృష్టవశాత్తూ ఔటైపోవడంతో మ్యాచ్ భారత్ నుంచి చేజారింది. ఆ మ్యాచ్‌లోనూ భారత్ గెలిచి ఉంటే సిరీస్ ఫలితమే మరోలా ఉండేది కదూ!

# బ్రె'జిల్...జిల్...జిల్'




**తొమ్మిదోసారి కోపా అమెరికా మహిళల ఫుట్‌బాల్ టోర్నీ టైటిల్ సొంతం**
**'షూటౌట్'లో 5–4 గోల్స్‌తో కొలంబియాపై విజయం**
**రెండు గోల్స్‌తో మెరిసిన మార్టా**

ఆరుసార్లు ప్రపంచ 'ప్లేయర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు నెగ్గిన మార్టా రెండు గోల్స్‌తో విజృంభించడంతో... బ్రెజిల్ జట్టు తొమ్మిదోసారి కోపా అమెరికా మహిళల ఫుట్‌బాల్ టోర్నీ టైటిల్ కైవసం చేసుకుంది. ఆదివారం అత్యంత హోరాహోరీగా సాగిన ఫైనల్లో బ్రెజిల్ 'షూటౌట్'లో 5-4 గోల్స్ తేడాతో కొలంబియాపై విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 4-4 గోల్స్‌తో నిలవడంతో... విజేతను తేల్చేందుకు షూటౌట్ అనివార్యమైంది. ఇందులో బ్రెజిల్ ఆధిక్యం కనబర్చింది. అంతకుముందు మ్యాచ్‌లో బ్రెజిల్ తరఫున మార్టా (90+6వ, 105వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో మెరవగా... ఏంజెలీనా (45+9వ నిమిషంలో), అమండా గుటెరెస్ (80వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు.

కొలంబియా తరఫున లిండా కైసెడో (25వ నిమిషంలో), టర్సియానె (69వ నిమిషంలో), మైరా రమిరెజ్ (88వ నిమిషంలో), లైసీ సంటోస్ (115వ నిమిషంలో) తలా ఒక గోల్ సాధించారు. 39 ఏళ్ల మార్టా 82వ నిమిషంలో మైదానంలో అడుగుపెట్టి బ్రెజిల్ స్కోరును 3-3తో సమం చేసింది. అనంతరం అదనపు సమయంలో మార్టా మరో గోల్ సాధించడంతో బ్రెజిల్ 4-3తో ఆధిక్యంలోకి వెళ్లినా... చివర్లో లైసీ గోల్‌తో కొలంబియా స్కోరు సమం చేసింది. దీంతో విజేతను నిర్ణయించేందుకు షూటౌట్ నిర్వహించాల్సి వచ్చింది. ఇందులో గోల్ కీపర్ లొరెనా డా సిల్వా రెండు పెనాల్టీ కిక్‌లను సమర్థవంతంగా అడ్డుకోవడంతో... బ్రెజిల్ వరుసగా ఐదోసారి కోపా అమెరికా కప్ కైవసం చేసుకుంది. గత ఐదు ఫైనల్స్‌లో బ్రెజిల్ జట్టు నాలుగుసార్లు కొలంబియాపైనే విజయం సాధించడం విశేషం. బ్రెజిల్ తరఫున 6 ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లు, 6 ఒలింపిక్స్‌లో బరిలోకి దిగిన మార్టా... కెరీర్‌లో 206 మ్యాచ్‌లాడి 122 గోల్స్ సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో అమెరికా చేతిలో ఓడిన బ్రెజిల్ జట్టు రజత పతకం సాధించిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో అమండా గుటెరెస్ ఆరు గోల్స్‌తో అత్యధిక స్కోరర్‌గా నిలిచింది.